విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



A.P VISION TV

టీవీ రిపోర్టర్లు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 03-08-2025 సంపుటి : 11 సంచిక : 181 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

**దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం**

**అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం**

**పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు**



ఒంగోలు,ఆగస్ట్2: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నం: సీఎం చంద్రబాబు

అమరావతి: అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పోలవరానికి కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ అండదండలు ఎప్పటికీ మరిచిపోలేమని నొక్కిచెప్పారు. గడ్కరీ అంకితభావం, చిత్తశుద్ధి చాలా గొప్పవని కొనియాడారు. గడ్కరీ హయాంలో అనేక హైవేలు పూర్తయ్యాయని ప్రశంసించారు. అసాధ్యమనుకున్న ప్రాజెక్టులనూ గడ్కరీ పూర్తిచేశారని గుర్తుచేశారు. ముంబై-పుణె మధ్య తొలి పీపీపీ మోడల్ రోడ్ నిర్మించారని తెలిపారు. ప్రపంచంలోనే మెరుగైన రోడ్ల వ్యవస్థ భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. గడ్కరీ చొరవతో రోజుకు 37 కిలోమీటర్ల హైవేల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు.ఏపీకి మరో 20 పోర్టులు రోబోతున్నాయని వివరించారు. అపారమైన నీటివనరులు ఏపీ సొంతమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్స్ తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. అమరావతి, హైదరాబాద్, చెన్నై,బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలని సూచించారు. బుల్లెట్ రైళ్ల ద్వారా నాలుగు కోట్లమంది ప్రయాణికులకు లబ్ధి కలుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్ఆర్ అడిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏపీ అడిగిన ప్రాజెక్టులపై గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. హైవేల పక్కన పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో డ్రైవర్లు లేని వాహనాలు వస్తాయని వెల్లడించారు.

## పీఎం కిసాన్ 20వ విడత నగదు విడుదల చేసిన ప్రధాని మోదీ..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా రిలీజ్ చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు.వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు.మీరు దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు. మీ సంక్షేమం కోసం మేం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు.

## పింగళి వెంకయ్యకు బాబు, జగన్ నివాళి

అమరావతి,ఆగస్ట్2: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు నివాళి అర్పించారు. ఆజన్మాంతం భరతమాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు. జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారని తెలిపారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తివర్ణ పతాకాన్ని అందించారని పేర్కొన్నారు.పింగళి వెంకయ్యకు మంత్రి నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఆయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరు గడించారని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పింగళి వెంకయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని లోకేశ్ అన్నారు. ఇకపోతే మాజీ సిఎం జగన్ కూడా పింగళికి నివాళి అర్పించారు. ఆయన గొప్ప దేశభక్తుడని అన్నారు.

## కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు.. వైసీపీపై పవన్ కల్యాణ్ ఫైర్



అమరావతి: కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా.. మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ఎంతో ప్రయత్నం చేస్తారని.. మనం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఏపీ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలని ఉద్ఘాటించారు. తమ ఈ ప్రయత్నం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నొక్కిచెప్పారు. ఇవాళ(శనివారం ఆగస్టు 2) మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈరోజు రోడ్లు వేయడమే కాదని.. ఇది భారత భవిష్యత్తుకు బలమైన పునాది అని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ఈ దేశ ప్రగతికి చిహ్నాలు రవాణా మార్గాలని నొక్కిచెప్పారు. గోల్డెన్ క్వార్డలేటర్ ద్వారా రహదారులు దేశ దశను దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పాయ్ మార్చారని కొనియాడారు. భారతదేశం ఎదుగుదలకు అసలైన బలం మౌలిక వసతులని.. దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అని ఉద్ఘాటించారు. 2014లో దేశంలో జాతీయ రహదారులు 91 వేల కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు లక్షా 40వేల కిలోమీటర్లకు చేరిందని చెప్పుకొచ్చారు. నిర్మాణ వేగం మూడు రెట్లు, బడ్జెట్ ఆరురెట్లు పెరిగిందని వివరించారు. అందుకే గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ప్రశంసించారు పవన్ కల్యాణ్.గత జగన్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా సరైన విధంగా స్పందించలేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 550కోట్లు ఇస్తే ఏపీ ప్రభుత్వం రూ.50 కోట్లు ఇచ్చి రోడ్లు వేశామని వెల్లడించారు. రవాణా లేని ఏజెన్సీ ప్రాంతాలను రోడ్లతో కలుపుతున్నామని.. అక్కడ డోలీ మోతలు లేకుండా చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ఇవ్వడంతో రూ.1000 కోట్లతో రోడ్లు వేయగలిగామని చెప్పుకొచ్చారు. అటవీ అనుమతులతోనే రోడ్లకు ప్రణాళికలు వేసి ముందుకు తీసుకెళ్తున్నామని ఉద్ఘాటించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

**బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు**

**దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి**

**తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం**

**అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం**

**కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్**



న్యూఢిల్లీ,ఆగస్ట్2: మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 03-08-2025

## బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు.ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది.ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.యూఎస్– పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్–పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్–పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు.పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6–8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే.చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది.

# దానం.... ఇక నిదానం

హైదరాబాద్, ఆగస్టు 2, బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందిరి వేళ్లూ ఆయన వైపు చూపుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో... 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారుగా నిలిచారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు... అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికిపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.



# కేసీఆర్ వరుసభేటీలు

## పక్కా వ్యూహంతో దళపతి



హైదరాబాద్, ఆగస్టు 2, తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్ఎస్‌లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే కేటీఆర్ , హరీశరావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటీ? ఒకసారి చూద్దాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది. వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీలో కూడా చాలా అప్‌డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్‌చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్‌డేట్స్‌చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది. అది రాజకీయంగా ఎంత సంచలనం కలిగించబోతోంది అనే విషయాలపై చర్చ జరుగుతోంది. ఈ రిపోర్టులో తమకు వ్యతిరేకంగా విషయాలు ఉంటే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ప్రభుత్వ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే విషయాలపై దృష్టి పెట్టారుతెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా వచ్చిన రామచంద్రరావు జిల్లాలను చుట్టేస్తున్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనంటూ చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని అంతర్గత కుమ్ములాటలతో ప్రజల తరఫున పోరాడే శక్తి ఆ పార్టీకి లేదని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు చూసి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఇప్పుడు బీజేపీవైపు ప్రజల చూస్తున్నారని ఆయన ప్రచారం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఊరూరా తిరుగుతున్నారు. ఇది కూడా బీఆర్ఎస్‌ను పరుగులు పెట్టించేలా చేస్తుంది. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభంకానున్నాయి. పార్టీ బలోపేతానికి ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలను కలుస్తుంటే, జిల్లా యాత్రలపేరుతో బీజేపీ జనంలో ఉంటోంది. ఇక్కడ బీఆర్ఎస్ మాత్రం కాస్త వెనకబడిందనే చెప్పాలి. ఇప్పుడు ఈవిషయంపై కూడా వ్యూహరచన చేస్తున్నారు కేసీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యే వరకు కేడర్ అంతా ప్రజల్లో ఉంటూనే ప్రచారం చేయాల్సిన అంశాలపై దృష్టి పెట్టబోతున్నారు.బీసీ రిజర్వేషన్ అంశంపై బీఆర్ఎస్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకున్నది లేదు. కానీ అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్న వేళ ఇప్పటికైనా స్పందించాలనే ఉద్దేశంతో భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. దీనిపై చర్చించేందుకు కరీంనగర్‌లో బీసీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం ఏంటీ, దాన్ని ఎలా కౌంటర్ చేయాలనే అంశాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలా పార్టీలోని అంతర్గత సమస్యలు, రాజకీయ ప్రత్యర్థలను ఢీ కొట్టే వ్యూహాలను కేసీఆర్ సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# పోస్టాఫీసు ముందు మహిళలు

హైదరాబాద్, ఆగస్టు 2,వికారాబాద్ జిల్లాలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. పరిగిలోని స్థానిక మహిళలు ఒక్కసారిగా పోస్టాఫీసు వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే భాగ్యలక్ష్మి స్కీం ద్వారా రూ. 2,500 నగదు జమ అవుతోందని స్థానికంగా వదంతులు రావడంతో.. వందలాది మహిళలు ఆ డబ్బులు తీసుకుందామని.. పోస్టాఫీసులో అకౌంట్‌లు తెరిచేందుకు ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. చిన్న పిల్లల్ని సైతం పట్టుకుని లైన్‌లో నిల్చున్నారు.అయితే ఇదంతా వట్టి పుకార్లు మాత్రమేనని.. భాగ్యలక్ష్మి స్కీంకు సంబంధించిన ఎలాంటి సర్క్యులర్ కూడా తపాలాశాఖకు రాలేదని.. సరైన సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక ప్రకటనలు ఫాలో అవ్వాలని తపాలా శాఖ సిబ్బంది కోరారు. అయితే తమ శాఖలో ఇలా అకౌంట్ల సంఖ్య పెరగడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ అసత్య ప్రచారాల గురించే ఎందుకు చెప్పుకుంటున్నామంటే తాజాగా, తెలంగాణలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 నగదును ఖాతాల్లోకి జమ చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్? పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత త్వరలో ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకొని అర్హులైన ప్రతి మహిళకు ఈ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. అయితే ఈ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా రాష్ట్రంలో ఓ పుకారు మాత్రం వేగంగా విస్తరించింది. ప్రభుత్వం పోస్టాఫీసులో ఖాతా ఉన్న వారికే మహాలక్ష్మి డబ్బులు ఇస్తుందన్నదే ఈ పుకారు. ఇంకేముంది ఆ సమాచారం నోటా ఈనోటా చేరి జనాలు పోస్టాఫీసులకు క్యూ కట్టేలా చేసింది. ఇది వికారాబాద్? జిల్లా పరిగిలో జరిగిందమహాలక్ష్మి పథకం ఆశిస్తున్న మహిళలు వందలాదిగా పోస్టాఫీసు వెళ్లి కొత్త ఖాతాలను తెరవడానికి బారులు తీరారు. ఉదయం నుంచి పోస్టాఫీసు ప్రాంగణం అంతా జనసందోహంతో మారిపోయింది. ఆధార్ కార్డులు, జీరాక్సులతో పోస్టాఫీస్? తెరవకముందే అంతా క్యూ కట్టారుఒకరికొకరు చెప్పుకోవడం వల్లే తాము ఇక్కడకు వచ్చామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయం అడిగితే పోస్టల్ సిబ్బంది దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారని మహిళలు చెబుతున్నారు. ఖాతా తెరవడానికి పొద్దున్నే అన్ని పనులు మానుకొని వచ్చామని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సి వచ్చిందని వాపోయారు.మాకే సమాచారం లేదు : పోస్టాఫీసు మేనేజర్?ను ఈ విషయంపై వివరణ కోరగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్? లేదా ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు.

# అమెరికా ఎందుకిలా..

న్యూయార్క్, ఆగస్టు 2, రక్షణ రంగంలో నెంబర్ వన్.. ఆయుధాల తయారీలో నెంబర్ వన్.. శాస్త్ర సాంకేతిక రంగాలలో నెంబర్ వన్.. తయారీ రంగంలో నెంబర్ వన్.. అప్పుల్లో కూడా నెంబర్ వన్.. ప్రపంచ మారకంలో నెంబర్ వన్.. వర్తకంలో, వాణిజ్యంలో నెంబర్ వన్.. అందువల్లే అమెరికా ప్రపంచాన్ని శాసిస్తుంది. ప్రపంచాన్ని కనుసైగతో వణికిస్తుంది. అందువల్లే అమెరికా అంటే ప్రపంచం మొత్తం భయపడుతుంది. అమెరికా ముందు తలవంచుతుంది..ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత అమెరికా ప్రపంచం మీద సాగించే పెత్తనం పెరిగిపోయింది. అన్ని దేశాల మీద సుంకాలు విధించడం.. తమ దేశంలో ఉంటున్న వారిని బయటికి పంపించడం.. వంటివి జరిగిపోతున్నాయి. యుద్ధ ఖైదీల మాదిరిగా వివిధ దేశాలకు చెందిన వారిని ట్రంప్ బయటికి పంపించాడు.. ఇప్పుడు సుంకాల కత్తిని ప్రపంచం మెడ మీద పెట్టి ఇబ్బంది పెడుతున్నాడు.. అయితే ఇలాంటి సుంకాలు విధించడం అమెరికాకు కొత్త కాదు. ప్రపంచ దేశాల మీద సుంకాలు విధించి అమెరికా భారీవ్యవస్థలను నిర్మించుకుంది. అమెరికా ఏర్పాటు చేసుకున్న వ్యవస్థల ఖర్చుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.నార్త్ ఆర్ వో పీ బీ 2 స్పిరిట్ యుద్ధ విమానాన్ని 4.2 బిలియన్ డాలర్ల ఖర్చుతో అమెరికా ఏర్పాటు చేసుకుంది. నాసా ప్రిసర్ వెన్స్ రోవర్ ను 2.7 బిలి యన్ డాలర్ల ఖర్చుతో ఏర్పాటు చేసింది.జుమ్ వాల్ట్ స్టీల్త్ డిస్ట్రాయర్ అనే జలాంతర్గామిని 8 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. కొలంబియా క్లాస్ సబ్ మెరైన్ ను 9.15 బిలియన్ డాలర్లతో నిర్మించింది. గేరాల్డ్ ఆర్. ఫోర్డ్ క్లాస్ ఎయిర్ క్రాఫ్ట్ ను 13 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. 150 బిలియన్ డాలర్ల ఖర్చుతో అంతరిక్షంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. ఇవన్నీ కూడా ప్రపంచ దేశాల ముక్కు పిండి వసూలు చేసిన డబ్బుతోనే అమెరికా నిర్మించింది. ఇప్పుడు కూడా ప్రపంచ దేశాల మీద కత్తి పెట్టిన అమెరికా.. ఇటువంటి వ్యవస్థలను నిర్మిస్తుందో చూడాల్సి ఉంది.

## 67 వేల కోట్లకు చేరిన అన్ క్లెయిమ్డ్ మనీ

ముంబై, ఆగస్టు 2, ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 67 వేల కోట్లు.. చాలా సంవత్సరాలుగా అలా మూలిగి పోతున్నాయి. పట్టించుకునే వారు లేరు. వాటిని తీసుకునేవారూ లేరు. ఇంతకీ ఆ నగదు ఎవరిది అనేది బ్యాంకులు బయట పెట్టడం లేదు. వాటిని తీసుకోవడానికి సంబంధిత వ్యక్తులు ముందుకు రావడం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా సంవత్సరాలుగా ఆ నిధులు అలాగే ఉంటున్నాయి. ఈ బ్యాంకు ఆ బ్యాంకు అని తేడా లేదు.. అన్ని బ్యాంకులలో ఆ నగదు ఉంది. కేవలం ప్రభుత్వ రంగబ్యాంకులు మాత్రమే కాదు.. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనూ దండిగా నగదు నిల్వలు ఉన్నాయి.వాస్తవానికి ఊరు పేరు లేకుండా స్విస్ బ్యాంకులలో నగదు నిల్వలు పోగుపడి ఉండడం మనకు తెలుసు. పైగా అవన్నీ నల్ల దొరలకు సంబంధించిన నగదు నిల్వలు. ఆ నగదు ఎవరికి చెందిందో.. ఎవరు వేశారో స్విస్ బ్యాంకులు చెప్పవు. చెప్పడానికి ఏమాత్రం ఇష్టపడవు. ఎందుకంటే ఆ నగదు వల్ల స్విస్ దేశానికి దండిగా లాభం ఉంటుంది. పైగా ఆ నగదుతో ఆ బ్యాంకులు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఇదంతా బయటకు తెలిసిన వ్యవహారమే. అయితే మనదేశంలో మాత్రం అలా కుదరదు. కాకపోతే భారీగా నగదు నిల్వలు నిర్వహిస్తున్న వ్యక్తులకు వివరాలను బయటకు చెప్పడానికి మన దేశ బ్యాంకులో ఒప్పుకోవు. కాకపోతే వేలకోట్ల నగదు నిల్వలు మనదేశంలో కొంతమంది వ్యక్తులకు మాత్రమే ఉంటాయి. ఆ నగదు మీద వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయి. ఆ నగదు ఎలా వచ్చింది? ఏ రూపంలో స్వీకరించారు? దానికి సంబంధించిన ఆధారాలను బ్యాంకుకు ఎప్పుడు ఒకప్పుడు సంబంధిత వ్యక్తులు సమర్పించే ఉంటారు. సమర్పిస్తూనే ఉంటారు.. ఒకవేళ ఆ వ్యక్తులు ఏవైనా అనధికారికంగా.. అసాధారణమైన కార్యకలాపాలకు పాల్పడితే ఆ ఖాతాలను నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది.పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330 కోట్లు ఉన్నాయి. ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని ఆన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏమైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి

## భారీగా పెరిగిన జీఎస్టీ

### సౌత్ లో ఏపీ ఫస్ట్

ముంబై, ఆగస్టు 2, ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర ఊూ వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళ్లు నమోదయ్యాయి.

ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

వరంగల్, ఆగస్టు 2, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

## ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

అదిలాబాద్, ఆగస్టు 2, తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మం జూరయ్యాయని వివరించారు.అంశంపైఅధికారులుతగినచర్యలు తీసుకుం టూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

## ప్రజా క్షేత్రంలోకి మీనాక్షి

హైదరాబాద్, ఆగస్టు 2, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో కొన్ని ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో పాద యాత్ర, శ్రమదానం పేరుతో పర్యటిస్తున్న సందర్భంగా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలలో ప్రజలతో ఈ పర్యటనలో భాగంగా మాట్లాడి, పార్టీ పరిస్థితీ, ప్రభుత్వ పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలకు సంబంధించి గ్రౌండ్ లెవెల్లో ఫీడ్ బయటకు తీసుకుంటున్నారు. ప్రజల మనోభావాలు, వారి సమస్యలు, అందుకు ప్రతిగా పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆమె నిశితంగా పరిశీలించే అవకాశాలున్నాయి. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పార్టీని క్రమశిక్షణలో నడుపుతున్న ఒక నాయకురాలిగా ఒక ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్నారు. జూలై 31న పరిగిలో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, ఆగస్టు 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ లో ఆగస్టు 4న కరీంనగర్ జిల్లాలోని చొప్పదండిలో ఆగస్టు 5న వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో ఆమె పర్యటిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఒక కమిటీ వేశారు. పార్టీని బలోపేతం చేసే దిశలో ఆమె చేస్తున్న పాదయాత్ర హాట్ టాపిక్ గా మారింది. ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీలో ఒక ఉత్సాహాన్ని నింపుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు.విపక్ష నేతలు మాత్రమే పాదయాత్ర చేసి, ప్రజల్లో తాము ఉన్నామని భరోసా ఇవ్వడమే కాకుండా, ప్రత్యక్షంగా వారి సమస్యలు తెలుసుకోవడానికి చేశారు. ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన వారికి ప్రజలు పట్టంకట్టిన చరిత్ర ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ లో చూశాం.కానీ ఈ పాదయాత్రకు ఒక ప్రాముఖ్యత ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కేవలం పదవే పరమావిధిగా ఎప్పుడూ అదే కోణంలో ఆలోచించే నాయకులు, వారికి చెందిన చానళ్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతున్నారు.ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందన ఎలా ఉంది. ప్రజలు ప్రజా ప్రభుత్వ తీరుపై ఏ విధంగా స్పందిస్తున్నారు. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందనే విషయాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం ఒక శుభ పరిణామం. ఈ పాదయాత్ర మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. కేవలం ఎన్నికల సమయంలో చేసిన పాదయాత్ర అధికారాన్ని అందిస్తుందని అనుకోవచ్చు కానీ, ఇలాంటి సమయంలో పాదయాత్ర ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాపాలన ఎలా ఉందని ప్రజల నుంచి తీసుకునే ఫీడ్ బ్యాక్ తో పార్టీ ఎలాంటి నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకోవచ్చని తెలిసిపోతుంది.అలాగే పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తుందని అనడంలో సందేహం లేదు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్వహించిన "జనహిత పాదయాత్ర" కు విశేష స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.అధికారంలో ఉండి పాదయాత్రలు చేయడమేంటని విమర్శిస్తున్న వారికి ఈ విధంగా జవాబిచ్చారు. ప్రజలతో మమేకమయ్యేందుకే ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఎంత వరకు చేరుతున్నాయి, రాబోయే రోజుల్లో ఇంకేం చేయాలి అని ప్రజలనే అడిగి తెలుసుకోవాలనేదే తమ సంకల్పమని తెల్పి చెప్పారు. అదుగుడుగున ఆమె ను ప్రజలు ఆదరిస్తున్న తీరు ప్రజల్లో కాంగ్రెస్ పై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.




## బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 2, బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారంరాత్రి వరకుఅవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్?కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు.గణితప్రయోగశాలలుసైతంఏర్పాటుచేయనున్నారు.విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్. చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జూన్ 20 న జేఎన్?టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్ఆర్ యూనివర్సిటీ, హెసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతి టి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్, ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

హైదరాబాద్‌బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేస్తున్న బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ నుండి మొదలు కుల గణన చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసనసభ ద్వారా చట్టం చేసి గవర్నర్ కి పంపించి అక్కడినుండి రాష్ట్రపతికి పంపించడం వరకు మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.రాష్ట్రపతి ఆమోదం పొందాల్సిన ఈ బిల్లు పై బిజెపి కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసన సభ లో బీసీలకు రిజర్వేషన్లపై మద్దతు ఇచ్చి ముస్లింల పేరు మీద అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తప్పులు ఉంటే సవరించి బీసీలకు



42 శాతం రిజర్వేషన్లు ఆమోదింపజేయాలి. బీసీ లకు న్యాయం చేయాలి. బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావు చేసే ధర్నాలు మీరు పాల్గొని మీరు కూడా బలహీన వర్గాల వ్యతిరేకి గా మారుతున్నారు. బిజెపి నేతలు బీసీలు రిజర్వేషన్లు సాధించాలనుకుంటే ఈ ధర్నా ఢిల్లీలో చేయాలి ప్రధాని మోడీని ఒప్పించండి. ఈ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావిస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో జేఏసీ ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని సాధింకున్నామో ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడానికి బీసీ సంఘాలు మేధావులు కదలాలి. రేపు 4 తారీఖు అందరం ఢిల్లీ వెళ్దాం రండి మన రిజర్వేషన్లు సాధించుకుందాం. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ధర్నా చేయాల్సింది హైదరాబాద్ లో కాదు ఢిల్లీ లో చేయాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధర్నా చౌక్ లో కూర్చుంటున్నారు. మీరు ప్రధాన మంత్రి కి ఒక్క మాట చెప్తే తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయి. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు పక్కా బీసీ ల వ్యతిరేకి. కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన , బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతి పంపేవరకు మేము మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్నారు.ముస్లిం ల పేరు చెప్పి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకున్న విధంగా బీజేపీ నేతలు చూస్తున్నారు. తెలంగాణ యావత్ బీసీ నేతలు,కుల సంఘాలు ఐక్యం కావాలి మన హక్కుల కోసం కొట్లడాలి సాధించుకోవాలి. బీజేపీ నేతలు మీ స్థాయిని ధర్నా చౌక్ దగ్గరకు తీసుకోకండి.. మాతో కలిసి ఢిల్లీ రండి. కేంద్రంలో అధికారంలో ఉండి బీజేపీ నేతలు ధర్నా చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్... ఎల్ఓసి గురించి తెలుసుకుందాం

పెండ్యాల రామ్ కుమార్, మంథని )

సీఎం రిలీఫ్ ఫండ్ వేరు, ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) వేరు. ఇప్పుడు వాటి గురించి అవగాహన కోసం తెలుసుకుందాం... సీఎం రిలీఫ్ ఫండ్ :-సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏదైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి (హాస్పిటల్లో కనీసం ఒక్క రోజైనా అడ్మిట్ అయి ఉండాలి) చేయించుకున్నప్పుడు, హాస్పిటల్ వారిచ్చే డిశ్చార్జి సమ్మరి ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకుంటే, చికిత్సకు ఆయిన మొత్తం లో 40 శాతం వరకు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఎన్ని లక్షల బిల్లు అయినప్పటికీ గరిష్టంగా రూ.60 వేలు మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) : ఎల్ఓసి అనేది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకయ్యే ఖర్చు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రం.ఎల్ఓసి అనేది ఎవరికైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి అవసరమున్నప్పుడు, బాధితుల దగ్గర ఒక్క రూపాయి కూడా లేనప్పుడు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల సిఫారసు తో ఇచ్చేదే ఎల్ఓసి. ఎల్వోసీ ద్వారా నగదు లేకుండానే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుంది.ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం స్వీకరించనున్నది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం సచివాలయంలో ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇకముందు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.గత సంవత్సరం జూలై 1 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించిన తర్వాత పక్కదారి పట్టే అవకాశం లేకుండా చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు.

### టీజీఎస్ ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను సద్వినియోగపరచుకోండి-మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్-ఆగస్టు నెలలో టూర్ ప్యాకేజీలు విడుదల

మంథని ఆగస్టు 02: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంథని డిపో ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఈ శ్రావణ మాసం ఆగస్టు నెలలో టూర్ ప్యాకేజీలు ప్రవేశపెట్టిందని, ప్రయాణికులు ప్రజలు ఈ ప్యాకేజీలను సద్వినియోగపరచుకోవాలని మంథని డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ కోరారు. సూపర్ లగ్జరీ బస్సు ద్వారా మంథని బస్టాండ్ నుండి పుణ్యక్షేత్రాలకు సురక్షితంగా తీసుకువెళ్లి దర్శనానంతరం మంథని కి తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఆగస్టు 3వ తేదీన మంథని బస్టాండ్ నుండి ఉదయం 6 గంటలకు కొమురవెళ్ళి,కొలనుపాక, స్వర్ణగిరి, యాదగిరిగుట్ట కు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1200, పిల్లలకు రూ. 800 లుగాచార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. ఆగస్టు 10వ తేదీన ఉదయం 6 గంటలకువేడారం సమ్మక్కసారలమ్మ, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి,భద్రాచలం,పర్ణశాలకు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1400, పిల్లలకు రూ. 800 లుగాచార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఆగస్టు 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కాణిపాకం,వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, ఆలంపూర్- జోగులాంబ యాత్ర 4 రోజులు పాటు సాగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 5040, పిల్లలకు రూ. 3790 లుగాచార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఆగస్టు 24 వ తేదీన ఉదయం 6 గంటలకుమానసాదేవి టెంపుల్, కోటి లింగేశ్వర స్వామి టెంపుల్,చాముండేశ్వరి టెంపుల్, ఏడుపాయల జాతర కు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1400, పిల్లలకు రూ. 800 లుగాచార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఆగస్టు 31వ తేదీన ఉదయం 6 గంటలకు అహోబిలం, శ్రీశైలం కు బస్సు బయలుదేరుతుందని రెండు రోజులలో పోయి రావడం జరుగుతుందని పైన తెలిపిన యాత్రలే కాకుండా 30 లేదా అంతకంటే ఎక్కువ మంది బృందంగా కోరినచో ప్రత్యేక బస్సులు కోరుకున్న ప్రదేశాలకు ఏర్పాటు చేయబడునన్నారు. మరిన్ని వివరాలకు 9701046752, 9959225923, 9948671 5142, 9948654656 నెంబర్లలో సంప్రదించి అడ్వాన్స్ బుకింగ్ సైతం చేసుకోవచ్చని డిఎం తెలిపారు.

# లిక్కర్ లింక్స్

## విజయవాడ టూ దుబాయ్..,వయా ముంబై

విజయవాడ, ఆగస్టు 2, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్ లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళ్తున్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళ్లు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తూండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది. పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

విశాఖపట్టణం, ఆగస్టు2, ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.. రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట

# ఉత్తరాంధ్ర వెలుగులు

విశాఖపట్టణం, ఆగస్టు2, ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లూ కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందడనడంలో అతిశయోక్తి లేదు.

# ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలు

ఏలూరు, ఆగస్టు 2, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్‌రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్‌రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు.కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. అయితే జిల్లాలో తనపై కేసులు పెరిగిపోవడంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు లక్ష్మన్ ఏలూరు జిల్లాకు షిఫ్ట్ అయ్యాడు. గత కొన్ని రోజులుగూ అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మణ్ ఒక రోజు పని నిమిత్తం ఏలూరు రైల్వే స్టేషన్‌కు పరిసరాల్లోకి వెళ్లాడు. అక్కడ ఉన్న కెమెరాలు లక్ష్మణ్‌ను గుర్తించి వెంటనే ఏలూరు కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారం అందించాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్‌ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్‌తో లక్ష్మణ్‌కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మైనింగ్ కు బ్రేక్...

నెల్లూరు, ఆగస్టు 2, నెల్లూరు తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయమేనని అంటున్నారు. ఇకపై తాను మైనింగ్ నుంచి పూర్తిగా తప్పుకుంటున్నానని వేమిరెడ్డి ప్రకటించారు. క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణ ఆలోచన విరమించుకుంటున్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. తనకు మైనింగ్ చేసే ఉద్దేశ్యమే లేదన్నారు. అలాగే క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలన్న ఆలోచనను కూడా విరమించుకుంటున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు.రైతన్నలకు ఒకే రోజు తీపికబురు సేవా కార్యక్రమాలతో... వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాలతో నెల్లూరు జిల్లా ప్రజలకు అందరికీ సుపరిచితులు. ఆయన నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తాను ఎంపీ కాకముందు నుంచే తాగునీటి పథకాలను ప్రారంభించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేవారు. వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో ఆయన సేవా కార్యక్రమాలను నిర్వహించుతూ వచ్చారు. కానీ 2019కి ముందు ఆయనకు రాజకీయాల్లోకి రావాలని గుబులు రేగి వైసీపీలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మంత్రులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పొసిగేది కాదు. దీంతో గ్యాప్ పెరిగింది. దీంతో పాటు తాను కోరిన స్థానాలు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరి 2024 లో నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు.అయితే ఆయన మీద పదే పదే మైనింగ్ ఆరోపణలు వస్తున్నాయి. సొంత పార్టీ నేతలతో పాటు ప్రత్యర్థిపార్టీ నేతలు కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటం ఆయనను కలసి వేసిందంటున్నారు

# కమలం పట్టుకోనున్నవెల్లంపల్లి



విజయవాడ, ఆగస్టు2, ఏపీలోరాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఒకవైపు మద్యం కుంభకోణానికి సంబంధించి అరెస్టులు జరుగుతున్నాయి. ఇంకోవైపు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శనకు దిగుతున్నారు. అయితే అరెస్ట భయంతోనే జగన్మోహన్ రెడ్డి అలా చేస్తున్నారని కూటమి చెపుతోంది. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో అయితే ఉంది. పార్టీలో ఉన్న చాలామంది సీనియర్లు సైలెంట్ అయ్యారు. అవకాశం ఉన్నవారు కూటమి పార్టీల్లో చేరారు. ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భవిష్యత్తును అంచనా వేసుకుని సదరు నేత బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.చాలామంది బిజెపి నేతలు ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే కేంద్రమంత్రిగా వ్యవహరించిన సుజనా చౌదరి లాంటి నేతలు.. ఈసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. కేవలం రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కుతుందని భావించి ఎమ్మెల్యే పదవివైపు వచ్చారు. అయితే సమీకరణల దృష్ట్యా ఆయనకు అవకాశం దక్కలేదు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిపోతే మేలన్న నిర్ణయానికి వచ్చారు. రాజ్యసభకు నామినేటెడ్ అయి కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయన ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అదే జరిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి సరైన నాయకత్వం అవసరం. ప్రస్తుతం బిజెపి గెలిచిన 8 అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే పొత్తులో భాగంగా మరికొన్ని సీట్లు అడిగే అవకాశం ఉంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే పనిలో పడింది బిజెపి.అయితే గత కొంతకాలంగా విజయవాడనగరానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ మారుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన గతంలో బిజెపిలో పని చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు అత్యంత సన్నిహితుడు కూడా. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే 2014 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో శ్రీనివాసరావును తన సొంత నియోజకవర్గాన్ని కాదని.. పక్క నియోజకవర్గానికి పంపించారు. అయినా వెల్లంపల్లి ఓడిపోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు.

# అందం కోసం నెయిల్ పాలిష్ వాడుతున్నారా.. ఈ క్యాన్సర్లు రావడం పక్కా!




నెయిల్ పాలిష్‌ను మహిళలు ముఖ్యంగా తమ అందాన్ని పెంచుకోవడానికి ఉపయోగిస్తారు. వివిధ రంగులు, డిజైన్‌లు అందుబాటులో ఉండటంతో, చాలా మంది దీన్ని అందం కోసం తప్పనిసరిగా ఉపయోగిస్తున్నారు. అయితే, దీని వినియోగం వల్ల కొన్ని అనర్థాలు కూడా కలగవచ్చు. నెయిల్ పాలిష్‌లో ఉండే రసాయనాలు, దీన్ని తొలగించేందుకు ఉపయోగించే నెయిల్ రిమూవర్లు, దీర్ఘకాలిక ఉపయోగం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గమనించాలి. అవేంటో చూద్దాం.. కెమికల్ ఎలర్జీలు : నెయిల్ పాలిష్‌లో ఫార్మాల్డిహైడ్, టోల్యూయిన్, డిబ్యూటైల్ ఫథాలేట్ (ఆఃఖ) వంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి కొంతమందిలో అలర్జీ రియాక్షన్లు కలిగించవచ్చు. కొంతమంది నెయిల్ పాలిష్ వేసిన వెంటనే దద్దుర్లు, చర్మం ఎర్రబారటం, పొక్కులు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారికి ఈ రసాయనాలు హాని కలిగించవచ్చు. నెయిల్ పాలిష్‌ను తరచుగా వాడడం వల్ల గోర్లు బలహీనపడతాయి. పాలిష్‌లోని రసాయనాలు గోర్లలో తేమను తగ్గించి అవి పగిలిపోయేలా చేస్తాయి. దీన్ని నివారించడానికి, నెయిల్ పాలిష్ వాడకానికి మధ్య విరామం ఇవ్వడం ఉత్తమం శ్వాసకోశ సమస్యలు: నెయిల్ పాలిష్ నుండి వచ్చే వాసన కొంతమందికి ఊపిరితిత్తుల సమస్యలు కలిగించవచ్చు. దీర్ఘకాలికంగా ఈ రసాయనాల వాసన పీల్చడం వల్ల మైగ్రేన్ తలనొప్పి, తల తిరగడం, అనారోగ్య సూచనలు కలగవచ్చు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు , శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారు నెయిల్ పాలిష్ వాసన తక్కువ ఉండే ప్రోడక్టులను ఎంచుకోవడం మంచిది. కొంతమంది నెయిల్ పాలిష్‌ను ఎక్కువగా వాడడం వల్ల గోర్లు పసుపు రంగులోకి మారిపోతాయి. ఇది ప్రధానంగా డార్క్ కలర్స్ ఎక్కువగా ఉపయోగించినప్పుడు జరుగుతుంది. హార్మోన్ అసమతుల్యత : కొన్ని అధ్యయనాలు నెయిల్ పాలిష్‌లోని ఫథాలేట్స్ వంటి రసాయనాలు శరీరంలోని హార్మోన్లను ప్రభావితం చేయగలవని సూచిస్తున్నాయి. దీని వల్ల గర్భధారణ సమస్యలు, హార్మోన్ ఇంబ్యాలెన్స్, తక్కువ ఫెర్టిలిటీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఎక్కువగా నెయిల్ పాలిష్ వాడకూడదు. ఫార్మాల్డిహైడ్ వంటి కొన్ని రసాయనాలు దీర్ఘకాలికంగా నెయిల్ పాలిష్‌లో ఉండడం వల్ల క్యాన్సర్ కారకంగా మారే అవకాశం ఉంది. అయితే, చాలా కంపెనీలు ఇప్పుడు ఫార్మాల్డిహైడ్-ఫ్రీ నెయిల్ పాలిష్‌లు అందుబాటులోకి తెస్తున్నాయి. నెయిల్ పాలిష్ రిమూవర్ హాని : నెయిల్ పాలిష్ తొలగించడానికి ఉపయోగించే ఏసిటోన్ బేస్డ్ రిమూవర్లు గోర్ల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఏసిటోన్ గోర్లలోని సహజ తేమను తొలగించి అవి పొడిగా మారేలా చేస్తుంది. దీని వల్ల గోర్లు విరిగిపోవడం మరింత ఎక్కువగా మారడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు నాన్-ఏసిటోన్ రిమూవర్‌ను ఉపయోగించడం ఉత్తమం. నెయిల్ పాలిష్‌ని తరచుగా ఉపయోగించడం వల్ల గోళ్ల చుట్టూ ఉండే చర్మం దెబ్బతిని, ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంది నెయిల్ పాలిష్ అందాన్ని పెంచే సాధనమే అయినప్పటికీ, దీని వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను కూడా అర్థం చేసుకోవాలి. సహజమైన, కెమికల్-ఫ్రీ నెయిల్ పాలిష్‌లను ఎంచుకోవడం, గోర్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. అప్పుడే మనం అందాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోగలం. గోళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి.

# అల్సర్లతో అల్లాడుతున్నారా? ఫస్ట్ ఏం తినాలో తినకూడదో తెలుసుకోండి..!



అల్సర్లు అన్నవాహిక, కడుపు లేదా చిన్న ప్రేగు యొక్క లోపలి పొరలో ఏర్పడే పుండ్లు. ఇవి సాధారణంగా హెలికోబాక్టర్ పైలోరి (ఊ. పైలోరి) అనే బ్యాక్టీరియా వల్ల లేదా నాన్-స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని మందుల వాడకం వల్ల వస్తాయి. అల్సర్ల చికిత్సలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు అల్సర్లను నయం చేయడానికి, నొప్పిని తగ్గించడానికి , పరిస్థితిని మరింత దిగజార్చకుండా నిరోధించడానికి సహాయపడతాయి. తేలికగా జీర్ణమయ్యే ఆహారం: సులభంగా జీర్ణమయ్యే ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఉడికించిన కూరగాయలు, మెత్తని అన్నం, అరటిపండ్లు , యాపిల్ సాస్ వంటి ఆహారాలు కడుపుపై ఒత్తిడిని తగ్గించి, జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. వేయించిన , జిడ్డుగల ఆహారాలకు దూరంగా ఉండాలి, ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి . అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఆహారాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా అల్సర్ల నుండి ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం: విటమిన్ ఎ కణాల పునరుత్పత్తికి మరియు శోథ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. క్యారెట్లు, బచ్చలికూర , చిలగడదుంపలు వంటి ఆహారాలలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ అల్సర్లను నయం చేయడానికి మరియు కడుపు యొక్క లైనింగ్‌ను రక్షించడానికి సహాయపడుతుంది. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి సహాయపడతాయి. పెరుగు , పులియబెట్టిన ఆహారాలలో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. నీరు - ఇతర ద్రవాలు: తగినంత నీరు త్రాగటం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మూలికా టీలు, కొబ్బరి నీరు వంటి ఇతర ద్రవాలు కూడా అల్సర్లకు ఉపశమనం కలిగిస్తాయి. కార్బోనేటేడ్ పానీయాలు కడుపులో గ్యాస్‌ను పెంచుతాయి. అల్సర్లను మరింత అసౌకర్యంగా చేస్తాయి. సోడా, ఇతర కార్బోనేటేడ్ డ్రింక్స్‌ను నివారించాలి. కారంగా ఉండే ఆహారాలు అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి . నొప్పిని పెంచుతాయి. మిరపకాయలు, కారం, ఇతర స్పైసీ మసాలా దినుసులకు దూరంగా ఉండాలి. 00:00 / 01:30 తీసుకోకూడని ఆహారాలు: సిట్రస్ పండ్లు, టమోటాలు వంటి పుల్లని ఆహారాలు కడుపులో ఆమ్లతను పెంచుతాయి . అల్సర్లను మరింత బాధాకరంగా చేస్తాయి. కెఫిన్ , ఆల్కహాల్ కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతాయి. అల్సర్లను నయం చేయకుండా నిరోధిస్తాయి. కాఫీ, టీ , ఆల్కహాల్‌ను నివారించాలి. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉప్పు, చక్కెర, కొవ్వు అధికంగా ఉంటాయి, ఇవి అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫాస్ట్ ఫుడ్, ప్యాక్ చేసిన స్నాక్స్‌కు దూరంగా ఉండాలి.

# నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా? ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..


పసుపు పాలు, దీనిని “గోల్డెన్ మిల్క్” అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది: పసుపు పాలు మెదడులో డోపమైన్ , సెరోటోనిన్ స్థాయిలను పెంచుతాయి, ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడానికి , ఆందోళనను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది జ్ఞాపకశక్తిని , అభిజ్ఞా పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి మరియు చర్మంపై ముడతలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు పాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: పసుపు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో , రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పసుపు పాలు రక్త నాళాల పనితీరును మెరుగుపరచడంలో , గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు పసుపులోని కర్కుమిన్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించగలదని సూచిస్తున్నాయి. అయితే, ఈ అంశంపై మరింత పరిశోధన అవసరం.’ పసుపు పాలు తయారు చేయడం సులభం , రుచికరమైనది. మీరు దీన్ని వివిధ రకాల పాలు , సుగంధ ద్రవ్యాలతో తయారు చేసుకోవచ్చు. ఉత్తమ ఫలితాల కోసం, సేంద్రీయ పసుపు , తాజా పదార్థాలను ఉపయోగించడం మంచిది. పసుపు పాలు సాధారణంగా సురక్షితమైనవి, అయితే మీరు ఏదైనా మందులు తీసుకుంటుంటే లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే, దానిని క్రమం తప్పకుండా తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# పెరుగుతో బరువుకు చెక్... ఇంకా బోలెడు అద్భుత ప్రయోజనాలు!



చాలామంది విపరీతమైన బరువుతో బాధపడుతూ బరువు తగ్గడం కోసం నానా తంటాలు పడుతూ ఉంటారు. అంటే బరువు తగ్గి నాజూకుగా మారాలి అనుకుంటే కొన్ని ఆహార పదార్థాలను తప్పకుండా తీసుకోవాలి. మీకు అటువంటి ఆహారాలలో పెరుగు ఒకటి. పెరుగుతో బరువు తగ్గటం మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మరి పెరుగుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి ప్రస్తుతం తెలుసుకుందాం పెరుగు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు సీజన్ ఏదైనా సరే ప్రతీ ఒక్కరూ పెరుగు తీసుకుంటే మనకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి .రోజువారి ఆహారంలో భాగంగా పెరుగును తీసుకోవడం ఎంతో మంచిది.. పెరుగులో మెగ్నీషియం, క్యాల్షియం , విటమిన్లు ఉంటాయి. పెరుగు మన శరీరంలో మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. గట్ హెల్త్ ను పెంచుతుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. పెరుగుతో ఈ అనారోగ్యాల నుండి రక్షణ ప్రతిరోజు మనం పెరుగు తీసుకోవడం వల్ల ఇందులో ఉండే ప్రోబయోటిక్ అనేక అనారోగ్య సమస్యలను అదుపులో ఉంచుతాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారు పెరుగు తినడం వల్ల కొంతమేర ఒక ఉపశమనం పొందుతారు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించి, రక్త సరఫరాను సమన్వయం చేస్తాయి. పెరుగు తినటం వలన గుండె జబ్బుల ప్రమాదం నుండి రక్షణ పొందుతారు. పెరుగులో నల్లమిరియాల పొడి కలిపి తీసుకుంటే బెనిఫిట్ పెరుగులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది . ఇక పెరుగులో నల్ల మిరియాల పొడిని కలుపుకుని తింటే ఎముకలకు బలం చేకూరుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అలెర్జీలు, అధిక రక్తపోటు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు నల్ల మిరియాల జోలికి పోకుండా ఉంటేనే మంచిది. బరువు తగ్గేందుకు పెరుగు బెస్ట్ పెరుగులో ప్రో బయోటిక్స్ , యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీనిని నల్ల మిరియాల పొడితో కలిపి తింటే బరువు తగ్గటానికి వీలు అవుతుంది. శరీరాకృతి కోసం వ్యాయామాలు చేసే వారు కూడా పెరుగును ఆహారంలో భాగం చేసుకుంటే సన్నగా నాజూగ్గా మారే అవకాశం ఉంది. పెరుగు ఆహారంలో భాగంగా చేసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఇక చర్మ ఆరోగ్యానికి, కేశాల ఆరోగ్యానికి కూడా పెరుగు దోహదం చేస్తుంది. టతిబఇశ్రీజీతిఎవతీ: ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.




# మనమే కొట్టినాం..రష్మిక ట్వీట్




విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో – అన్ని ఈ టీ–÷–వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె–క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. చేస్తోంది.

# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

## నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు– హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ



మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు– చెప్పింది.

# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ–ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ – కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷–టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

# కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్షు

## లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.






# నాచారంలో కొత్త మల్టీప్లెక్స్

## లాంఛనంగా ప్రారంభించిన దిల్ రాజు

హైదరాబాద్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్. మూవీ లవర్స్‌ని అలరించడానికి మరో కొత్త మల్టీప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. అత్యంత విలాసవంతమైన, అధునాతన సౌకర్యాలతో కూడిన యూకే సినీప్లెక్స్ నాచారంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్‌లతో పాటు శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ 4–స్క్రీన్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, యూకే సినీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉందని ప్రశంసించారు. 'సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.



ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీమతి ప్రృతికా ఉదయ్, శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు– పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. యూకే సినీప్లెక్స్ కేవలం ఒక సినిమా థియేటర్ మాత్రమే కాదని, ఇది ఒక పూర్తిస్థాయి వినోద అనుభూతి అని నిర్వాహకులు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో పాటు–, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇక నాచారంలో కొత్తగా ప్రారంభమైన సినీప్లెక్స్ నగరవాసులకు సరికొత్త సినిమా అనుభూతిని అందించబోతుంది. ఈ మల్టీప్లెక్స్ ప్రేక్షకులకు అత్యంత సౌకర్యాన్ని అందించే మృదువైన సీటింగ్, విలాసవంతమైన వీక్షణ కోసం ప్రీమియం రిక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలను ఏర్పాటు– చేసింది. సినిమాలోని ప్రతి ధ్వనినీ స్పష్టంగా వినిపిస్తూ, ప్రేక్షకులను సినిమా ప్రపంచంలో లీనం చేసే అట్మాస్ సౌండ్ వ్యవస్థను కలిగి ఉంది. దృశ్యాలను స్పష్టంగా, మెరుగైన నాణ్యతతో చూడటానికి లేజర్ ప్రొజెక్షన్, అద్భుతమైన దృశ్య అనుభవం కోసం సిల్వర్ స్క్రీన్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు–, ప్రేక్షకుల కోసం లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్‌విచ్‌లు, డెజర్ట్‌లు వంటి రుచికరమైన ఆహారం, పానీయాలు కూడా ఒకే చోట లభించడం యూకే సినీప్లెక్స్ ప్రత్యేకత. నాచారంలో యూకే సినీప్లెక్స్ ప్రారంభం హైదరాబాద్ నగర వినోద రంగానికి ఒక సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**
**రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి**
**రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**
**రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం**
**రైతులు అధికం మోతాదులో యూరియా వాడరాదు**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల(విజయసారథి):రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకాశంజిల్లా, దర్శి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా 5వేలు, పీఎం కిసాన్ ద్వారా 2, వేలు మొత్తం 7000 రూపాయలు రైతుల ఎకౌంటుకు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలోని బుగ్గ రామేశ్వరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొని పీఎం సీఎం గారి ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ, న్యాయ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ....రైతులు పంట వేసినప్పటినుంచి ధాన్యం ఇంటికి వచ్చేవరకూ ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు రైతుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి నష్ట పోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని ఈ క్రాపు పంట నమో ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు సులభతరంగా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పు కనిపించే విధంగా సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.గతంలో పెన్షన్, రేషన్ కార్డులు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగే వారిని నేడు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల గుమ్మం తట్టి వారికి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు నాలుగువేల నుంచి 15 వేల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్ కాలువ తప్ప ఏమీ లేదని ప్రస్తుతం మన ప్రాంతంలో నాలుగైదు కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీరు వస్తుందన్నారు. ఇదంతా దివంగత ఎన్టీ రామారావు గారి కృషి వల్ల నేడు నంద్యాల జిల్లా సస్యశ్యామలంగా ఉందన్నారు. నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎక్కువ మోతాదులో యూరియా వాడకుండా అవసరం మేరకు మాత్రమే వాడాలన్నారు. ఎకరాకు కేవలం రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని ఎక్కువ యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతిని ప్రజలకు అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. గతంలో వర్షాధారం మీద ఆధారపడి మన ప్రాంతంలో ఉన్న చెరువులు కుంటలు నిండే పరిస్థితి ఉండేదని నేడు తెలుగు గంగా, హెచ్ ఎన్ ఎస్ ఎస్ తదితర కాలువల ద్వారా మన చెరువులు నింపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం అమరావతి నుంచి కుప్పం వరకు కాలువల ద్వారా నీరు పోవడంతో మన ప్రాంత వ్యవసాయ భూములకు అధిక డిమాండ్ ఏర్పడిందన్నారు. వెనకబడి ఉన్న మన ప్రాంతానికి మంచి డిమాండ్ రావడం ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల వల్లనే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులకు ఉపాధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ మరియు పోలీస్ ఉద్యోగాలు కూడా చాలామందికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గతంలో ముఖ్యమంత్రివర్యులు హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదేవిధంగా అమరావతిలో విద్యాసంస్థలు పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు చేసి రాజధాని రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా 10సెంట్లు పైబడి ఉన్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు పెట్టుబడి ఆర్థిక సాయంగా ప్రతి సంవత్సరం రూ.20 వేలు అందజేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మొదటి విడత ఖరీఫ్ సాగుకు రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రెండవ విడత రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) రబీ సాగుకు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వేసవి కాలంలో మూడవ విడత రూ.6వేలు (అన్నదాత సుఖీభవ రూ.4వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నగదు ద్వారా రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎవ్వరి మీద ఆధారపడకుండా ప్రభుత్వమే రైతుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగేలా, మార్కెటింగ్ సౌలభ్యం పెంచడం ద్వారా వారు పండించిన పంటకు వారే ధర నిర్ణయించే స్థాయికి ఎదిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ఉన్న 2,06,052 మంది రైతాంగానికి రూ.140.57 కోట్లు అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాల ద్వారా నగదు విడుదల చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 3.26 లక్షల హెక్టార్లలో ఎక్కువ శాతం వరి, మొక్కజొన్న వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కృష్ణ నది జలాలు సమృద్ధిగా ఉన్నాయని వాటి ద్వారా సుమారుగా 5.98 లక్షల వేల ఎకరాల్లో సాగుకు సరిపడా కెనాల్ వ్యవస్థ నీరును సద్వినియోగం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు యూరియా ఎక్కువ వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాలు తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికారుల సలహా, సూచనలు పాటిస్తూ అవసరమైన మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు.జిల్లాలో ఇప్పటి వరకే 22 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు రైతు సేవ కేంద్రాలు, మార్క్ఫెడ్, పాక్స్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఇంకనూ 3500 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యం ఉన్నాయన్నారు. వరి పంటకు యూరియా కేవలం రెండు లేక మూడు బస్తాలు వినియోగిస్తే సరిపోతుందని, అదికాక రైతులు అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే నలబై డ్రోన్లు ఉన్నాయని, వాటితోపాటు రైతు గ్రూపులకు 40 ఇవ్వడం జరుగుతుందని వాటి ద్వారా పంటలకు వేగవంతంగా రసాయనాలను పిచికారి చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 50 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం జరుగుతుందని దానిని లక్ష ఎకరాలకు పెంచేలా ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతుల సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. పొలంలో వేసే పంట కంటే పొలం గట్ల మీద వేసే పంటల ద్వారా అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నంద్యాల సన్నబియ్యానికి ప్రభుత్వం సరిపడా మద్దతు ధర ఇస్తున్నప్పటికీ రైతులు వర్షాలకు భయపడి వాటిని తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా నష్టం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు రైతులు జిల్లాలో ఉన్న శీతల గిడ్డంగులలో వారి పంటలను నిలువ చేసుకొని అధిక దిగుబడి వచ్చినప్పుడు వాటిని విక్రయించేలా చూడాలని కలెక్టర్ రైతులకు సూచించారు.×అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా లబ్ధి పడని లబ్ధిదారులు కంగారు పడకుండా సచివాలయంలో దరఖాస్తులు ఇచ్చినట్లయితే వాటిని స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి రైతు ఈకెవైసి తప్పక చేయించుకొని ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్పీసీఐ పోర్టల్ లో రైతుల బ్యాంకు ఖాతాకు ఆధార్ ట్యాగ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. అందుకు రైతు సేవా కేంద్రాలు, బ్యాంక్ అధికారులు సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారుగా 30వేల మంది రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు రైతులు వారి పంటను ఈ-పంటలో కూడా నమోదు చేయించాలన్నారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఒకేసారి పదివేల రూపాయలు జమ అవ్వడం జరుగుతోందన్నారు. వెబ్ ల్యాండ్ రికార్డ్స్ లో వారి పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న సమస్యలను పరిష్కరించి త్వరితగతిన నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పిఎం సూర్య ఘర్ పథకం క్రింద మిద్దె ఉన్న వారందరూ



కూడా సోలార్ ఫలకలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మినహాయింపు ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందని వాటిని గ్రామస్తులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి 206052 మంది రైతులకు రూ.140.57 కోట్ల మెగా చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకానికి సంబంధించి పలువురు రైతుల అభిప్రాయాలు1) రైతులను ఆదుకున్న కృషివలుడు రాష్ట్ర ముఖ్యమంత్రినంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పి. జిక్రియా భాష తనకున్న ఎకరా పొలంలో వరి పండిస్తూ ఎంతో లబ్ధి పొందుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ద్వారా నగదు జమ్మవ్వడం జరిగిందని, అంతేకాకుండా దీపం-2 పథకం ద్వారా గృహిణులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటామన్నారు.2) అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ అందడం చాలా సంతోషంనంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సురేష్ తనకున్న 6 ఎకరాల భూమిలో వివిధ రకాల పంట పొలాలను పండిస్తూ లబ్ధి పొందుతున్నానని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు మధ్యతరగతి రైతులకు ఎంతో చేయూతగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ పెన్షన్, దీపం పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందడం జరుగుతోందన్నారు.3) ప్రభుత్వ సాయం.......మరువలేనిదినంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పెద్ద నాగపుల్లయ్య తనకు ఉన్న ఒక్కటిన్నర పొలంలో పంట పొలాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా రూ.7వేలు జమ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నగదు ద్వారా పంట విత్తనాలు కొనుగోలు, ఇతర ఖర్చులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణ హిత రాఖీలనే వినియోగించండి

**దేశీయ విత్తనాలతో రాఖీలు ఆరోగ్యకరం**
**పర్యావరణ హితంగా జీవించండి**
**మన ఆరోగ్యం మన జీవన విధానంతో ఉంటుంది**

విశాఖపట్నం(విజయసారథి):శ్రీరంజని, స్టేట్ జెసి ఎస్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిపర్యావరణ హిత రాఖీలనే వినియోగించండి అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర జాయింట్ ఎన్విరాన్మెంటల్ చీఫ్ సైంటిస్ట్ శ్రీరంజని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విశాఖపట్నం నగరంలో మాధవధార లోని కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ కార్యాలయం లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ నేతృత్వంలో మురళి మాధవ విద్యాలయం, శ్రీ విద్యా వికాస స్కూల్ విద్యార్థులతో దేశీయ విత్తనాలతో రాఖీ లు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశీయ విత్తనాలతో రాఖీలు ఆరోగ్యకరం అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించండి అని కోరారు. ప్రకృతి ఆధారత ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన జీవన విధానంతో ముడిపడి ఉంటుందని వివరించారు.కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుంద మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణ స్పృహ ఉండాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ పట్ల నిరంతరం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పలు పర్యావరణ దినోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. పర్యావరణ



పరిరక్షణలో యువత పాత్ర చాలా ఉందన్నారు. విత్తన రాఖీలు తయారు చేయడం, మహా వృక్షాలకు వృక్షాబంధనం చేయడం ద్వారా సమస్త జనావళికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, వనమాలి సిటిజి సంస్థల అడ్మిన్లు మళ్ళ సరిత అరవల అరుణ, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ అనకాపల్లి ఫెసిలిటేటర్ కృష్ణకుమారి, మినియేచర్స్ ఆర్టిస్ట్ రమాదేవి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, కోఆర్డినేటర్ జె రాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సీడ్ రాఖీలు తయారు చేశారు

# రేపటి వరకూ అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

**ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది దర్శనం**

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్ర కు తాత్కాలిక బ్రేక్ పడింది.కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి శుక్రవారం ప్రకటించారు. పహల్గాం,



బల్తాల్ ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరం కావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు.ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# కలెక్టరేట్లో తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్లారి రాఘవ జయంతి

విశాఖపట్నం(విజయసారథి):విశాఖపట్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ తెలుగు నాటక రంగంలో బళ్ళారి రాఘవ సేవలను గుర్తు చేసుకున్నారు. నాటక రంగంలో సంచలనాలు సృష్టించి, సినిమా రంగం వైపు వెళ్లి గొప్పనటులుగా గుర్తింపు పొందారన్నారు. తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, హిందీ భాషలన్నింటిలోనూ రాఘవ నటించారని వివరించారు. కళా రంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా 1981లో తపాలా బిళ్లను విడుదల చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు కలెక్టరేట్ లోని పలు విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.




# రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించిన అరుణ్ జైట్లీ కుమారుడు

న్యూఢిల్లీ: దివంగత మాజీ కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ తనను బెదిరించినట్లు ఇవాళ రాహుల్ గాంధీ తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరసన చేపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అరుణ్ జైట్లీ తనను బెదిరించినట్లు రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన కాంగ్రెస్ పార్టీ వార్షిక లీగల్ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను అరుణ్ జైట్లీ కుమారుడు రోహన్ జైట్లీ ఖండించారు. రోహన్ తన ఆన్‌లైన్ అకౌంట్‌లో స్పందిస్తూ.. సాగు చట్టాలను 2020లో ప్రవేశపెట్టారని, కానీ రైతు ఉద్యమం వల్ల ఆ మూడు చట్టాలను రద్దు చేసినట్లు గుర్తు చేశారు.అయితే తన తండ్రి అరుణ్ జైట్లీ.. ఆ చట్టాలను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ముందే మరణించినట్లు రోహన్ తెలిపారు. విపక్షాలను బెదిరించడం తన తండ్రి నైజం కాదు అని, ఆయన బహిరంగ చర్చలకు ఇష్టపడేవారన్నారు. తన తండ్రి 2019లో చనిపోయారని, కానీ సాగు చట్టాలను 2020లో ప్రవేశపెట్టారన్నారు.దివంగత నేతల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని రాహుల్‌ను ఆయన కోరారు. మనోహర్ పారికర్ చివరి రోజులు గడుపుతున్న సమయంలో కూడా రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలే చేసినట్లు రోహన్ ఆరోపించారు.




# ములుగుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



చుంచుపల్లి, ఆగస్టు 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ములుగుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం దాత, కొత్తగూడెం బాబు క్యాంపునకు చెందిన సందీప్ బ్యాగులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని కోరారు. దాతలు మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాము, ఉపాధ్యాయులు వెంకటమ్మ, బాలు, గ్రామస్తులు నరేశ్, లక్ష్మణ్, చంటి, వరప్రసాద్, సీఆర్పీ రవీందర్, మధు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో గుడిసె ఆది కృష్ణమ్మ




ఆదోని(విజయసారథి):ఆదోని మండలం నాగనాథహళ్లి గ్రామంలోకూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ముఖ్యమైనది రాష్ట్ర రైతన్నల సహాయార్థం చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకము ముఖ్యమైనది.ఇందులో భాగంగా శనివారం జాతీయ టిడిపి అధ్యక్షులు మనరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాప్రారంభిస్తున్న సందర్భంగా నాగనాథానహల్లి గ్రామంలో గుడిసె కృష్ణమ్మ వ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొన్నారు.ఆదోని నియోజకవర్గం రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద రూ.12.52 కోట్లు, ఆదోని నియోజకవర్గం రైతుల అకౌంట్లలోకి ఈరోజు కూటమి ప్రభుత్వం జమాచేసింది ముక్యంగా .ప్రధాని నరేంద్రమోడీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## బళ్లారి రాఘవ చారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన డి. ఆర్. ఓ. నరసింహులు



తిరుపతి(విజయసారథి):రంగస్థలం నాటకానికి బళ్ళారి రాఘవాచారి విశేష సేవలు అందించారనీ వైవిధ్యమైన పాత్రలు ధరించి పరిణీతి చెందిన కళాకారుడుగా గుర్తింపు పొందాలని డిఆర్ఓ నరసింహులు తెలిపారుశనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు బళ్ళారి రాఘవాచార్య జయంతి సందర్భంగా డిఆర్ఓ నరసింహులు, జిల్లా అధికారులు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా డి. ఆర్. ఓ. మాట్లాడుతూ... బళ్ళారి రాఘవ చారి తెలుగు నాటకరంగలో ప్రముఖమైన వ్యక్తి అని సినిమాలలో తన రచనలతో ప్రసిద్ధి చెందారని అన్నారు. నాటక రంగంలో ఎన్నో పాత్రలతో నటించి మంచి పేరును పొందారని అన్నారు. రాయలసీమలో జన్మించిన రాఘవాచార్య రంగస్థలంలో తన నటనతో ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఆర్ ఐ ఓ లాలప్ప గారికి పిడిఎస్యు-ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం

కర్నూలు(విజయసారథి):అకాడమిక్ ప్రారంభంలోనే సెలవు రోజుల్లో తరగతులను నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర నాయకులు రమణ కుమార్ (ఎన్ ఎస్ యు ఐ ) జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో సెలవు దినములో, అధిక తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని ఆర్ ఐ ఓ గారిని కోరారు. ఈ సందర్భంగా రమణ కుమార్, సాయికుమార్ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నడుపుతున్న, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులలు వసూలు చేస్తూ ధనమే ధ్యేయంగా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న కూడా విద్యాధికారులు ఏమాత్రం పట్టించుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులకు క్రీడలు, మానసిక వికాసం లేకుండా తరగతి గదిలో ఖైదీలుగా బంధిస్తూ నిర్బంధ విద్యను అమలు చేస్తున్న ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగర ఉపాధ్యాయులు అస్లాం భాష, ఎన్ఎస్ యు ఐ నాయకులు నవదీప్ తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా జడ్పిటిసి ఉప ఎన్నికలు

### డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

### - పులివెందుల జడ్పిటిసి స్థానానికి 12 నామినేషన్లు, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానానికి 21 నామినేషన్లు

### - పులివెందులలో 15 పోలింగ్ స్టేషన్లు 10601 ఓటర్లు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ స్టేషన్లు 24606 ఓటర్లు

కడప(విజయ సారథి):పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్ నందు పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నిర్వహణ పై జెడ్పి సీఈవో ఓబులమ్మ తో కలిసి డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ... జెడ్పిటిసి ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో.. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందితో పాటు ఓటర్లు, సాధారణ ప్రజానీకం అందరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పులివెందల రెవిన్యూ డివిజన్, కడప రెవెన్యూ డివిజన్ అంతట అమలులో ఉంటుందని తెలిపారు. సెల్సిటివ్, క్రిటికల్, వల్నరబిలిటీ పోలీస్ స్టేషన్లను గుర్తించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగింది.జడ్పిటిసి ఉప ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పులివెందుల



ఆర్వోగా నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఒంటిమిట్ట ఆర్వోగా డిప్యూటీ కలెక్టర్ రిమ్స్ రంగస్వామి లను నియమించారన్నారు.జులై 30 నుంచి ఆగస్టు 1వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించామన్నారు. పులివెందుల స్థానానికి సంబంధించి 12 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి సంబంధించి 21 నామినేషన్లు వచ్చాయన్నారు. శనివారం నామినేషన్ పత్రాల పరిశీలించడం జరిగిందన్నారు.ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తిరస్కరణకు గురైన వాటిపై అప్పీలేట్ అధికారికిఫిర్యాదు చేసుకోవచ్చునన్నారు.ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెల్లడిస్తామన్నారు.పులివెందులలో 15 పోలింగ్ స్టేషన్లు 10601 ఓటర్లు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ స్టేషన్లు 24606 ఓటర్లు ఉన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కే ప్రకాష్ బాబు బాబు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సుధాకర్,పులివెందుల ఏఆర్ఓ కృష్ణమూర్తి, ఒంటిమిట్ట ఏఆర్ఓ సుజాతమ్మ, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అండగా నిలవాలి

### పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలి

### జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం(విజయసారథి):ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వారికి అన్ని రకాల అవకాశాలను కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను చేరువ చేయాలని సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా విజిలెన్స్ ఢ మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, విశాఖపట్నం ఆర్డీవో శ్రీలేఖ, ఏసీపీలు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమావేశంలో భాగంగా ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వివరించారు. ఇన్వెస్టిగేషన్ దశలో 147, పెండింగ్ ట్రయిల్ లో 695 కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం చెల్లించాలన్నారు. మిగిలిన వారికి రావాల్సిన నిధుల కోసం ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. డివిజన్, మండల స్థాయిల్లో సివిల్ రైట్స్ డేలను నిర్వహించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని అధికారులకు




సూచించారు.పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలిజిల్లాలో వివిధ సంస్థల్లో, కంపెనీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అధికారులు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని శనివారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సఫాయి కర్మచారీ సమావేశంలో కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ ఉపాధి పొందేందుకు గాను రుణ సదుపాయం కల్పించాలని, గృహ నిర్మాణ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. పని ప్రాంతాల్లో వారికి ప్రత్యేక వసతులు కల్పించాలని చెప్పారు. స్టీల్ ప్లాంట్, రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉప క్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డు 28లో కార్మికులకు జీతాలు చెల్లించలేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.సమావేశాల్లో వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, ఆంజనేయ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 30000 విరాళం అందించిన రిటైర్డ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం సూర్య భాస్కరరావు



.జగ్గంపేట(విజయసారథి):స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 30000 విరాళం అందించిన రిటైర్డ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం సూర్య భాస్కర్ రావు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా సూర్య భాస్కర్ రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థకే నేను పదవి విరమణ పొందిన నేపథ్యంలో ఈ చిరు విరాళం అందించానని అన్నారు. అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్, జగ్గంపేట సెక్రెటరీ శివ, వేములకొండ జోగారావు, నకిరేడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 30000 విరాళం అందించిన రిటైర్డ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం సూర్య భాస్కరరావు



జగ్గంపేట(విజయసారథి):స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 30000 విరాళం అందించిన రిటైర్డ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం సూర్య భాస్కర్ రావు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా సూర్య భాస్కర్ రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థకే నేను పదవి విరమణ పొందిన నేపథ్యంలో ఈ చిరు విరాళం అందించానని అన్నారు. అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్, జగ్గంపేట సెక్రెటరీ శివ, వేములకొండ జోగారావు, నకిరేడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

### పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం

### ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

బెంగళూరు,ఆగస్ట్2: ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది.

గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47)

# కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెల్ఫ్ లీడర్షిప్ వర్క్‌షాప్



విశాఖపట్నం(విజయసారథి):జోన్-1లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల 33 మంది ప్రిన్సిపాళ్లు మరియు ముగ్గురు డిసిఒల కోసం కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెల్ఫ్ లీడర్షిప్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గౌరవ మంత్రివర్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి గారు, ప్రిన్సిపాళ్లు తమ నాయకత్వ నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి, వారి మానసిక మరియు విద్యా అభివృద్ధికి ఎలా దోహదపడాలి అనే విషయాలను వివరంగా తెలియజేశారు. విద్యా సంస్థల్లో సానుకూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రిన్సిపాళ్లు దార్శనికతతో మరియు బాధ్యతతో

### హోటల్ డైమండ్ పెరల్, డైమండ్ పార్క్

### మంత్రి గారి ప్రసంగం

ముందుండాలని ఆయన సూచించారు., ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు 80 మందికి లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ అందజేసి వారిని డాక్టర్లు చేసే దిశగా ప్రోత్సహిస్తామని మంత్రి గారు ప్రకటించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యా మరియు భావోద్వేగ మద్దతు ఇవ్వాలన్నది ఆయన ప్రధాన సందేశం.ఈ వర్క్‌షాప్‌లో ప్రిన్సిపాల్సి యొక్క"స్వీయ నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా సంస్థలో ఇతరుల నాయకత్వాన్ని ఎలా పెంపొందించవచ్చు" అన్న అంశంపై శిక్షణను అందించిన కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సభ్యులు మిస్టర్ థామస్ మరియు మిస్టర్ ఫరీజ్ ను మంత్రి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వర్క్‌షాప్ ప్రిన్సిపాళ్లలో స్వీయ నాయకత్వం అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి గారు పేర్కొన్నారు.ఈ శిక్షణలో పాల్గొన్న ప్రిన్సిపాళ్లు కు, ఇది వ్యక్తిగతంగా మరియు సంస్థ పరంగా అభివృద్ధికి దోహదం చేస్తుందంటూ తమ ఆనందాన్ని ×వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం డిసిఓ ఎన్ రామకృష్ణ గారు, విజయనగరం డి సి ఓ× ఎస్ రూపవతి మరియు శ్రీకాకుళం డి సి ఓ జి గ్రేస్ లు పాల్గొన్నారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com